ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.17.11.2024 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. విద్యుత్ వాహానాలకు సంబంధించి కొత్త విధానం రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి అమలులోకి వస్తుంది. ఎలక్ట్రిక్ టూవీలర్లు, ఆటోలు, బస్సులు, ఇతర వాహనాలకు 100% పన్ను మినహాయిస్తారు
2. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల ప్రధాన కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణానికి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆమోదముద్ర వేసింది.
3. ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించడం వల్లే రాష్ట్రంలో ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
4. మూసీ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వ వైఖరిని పునరాలోచించుకోవాలని కేందర్ మంత్రి కిషన్ రెడ్డి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

-------------------------

**EV Policy:**

ఎలక్ట్రిక్ వెహికల్- EV విధానాన్ని రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. జీవో

41 ద్వారా ప్రవేశపెడుతున్న ఈ విధానం, 2026 వరకు అమల్లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ తరహా పరిస్థితులు హైదరాబాదులో రాకుండా ఈ విధానాన్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు. ఎలక్ట్రిక్ టూవీలర్లు, ఆటోలు, బస్సులు, ఇతర వాహనాలకు 100% పన్ను మినహాయింపు ఉంటుందని మంత్రి వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీ కూడా ఉండబోదని తెలిపారు.

**DESK**

----------------------------------

**Indira Mahila Shakthi**

రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల ప్రధాన కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవన్ల నిర్మాణానికి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆమోదముద్ర వేసింది. మెరుగైన మౌలిక సదుపాయాలు, అవకాశాల కల్పన ద్వారా మహిళా స్వయం సహాయక బృందాలను మరింత బలోపేతం చేసే దిశగా నిర్మిస్తున్న ఈ భవనాల నిర్మాణానికి అనుమతినిస్తూ ఒక జీవో వెలువడింది. ఇందిరా మహిళా శక్తి భవనాలు, శిక్షణా కార్యక్రమాలతో పాటు, స్వయం సహాయక బృందాలు తయారు చేసే ఉత్పత్తుల మార్కెటింగ్, ప్రదర్శనల ఏర్పాటు, ఉపాధి అవకాశాలు, ఆర్థిక వ్యవహారాల మెరుగుదల వంటి కార్యక్రమాలు చేపడతాయి. ఒక్కో భవన నిర్మాణానికి దాదాపు 5 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 19న వరంగల్ లో శంకుస్థాపన ద్వారా ఈ భవనాల నిర్మాణాన్ని ప్రారంభిస్తారు.

**PN**

--------------------

**PADDY:**

దేశంలో వరిసాగు ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ఇంతకుముందు పంజాబ్ మొదటి స్థానంలో ఉండేది. అయితే ఈ వానాకాలం సీజన్ లో గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం గత ఏడాది 25 లక్షల ఎకరాల్లో ఉండగా, 61 శాతం అంటే 40 లక్షల ఎకరాల మేరకు పెరిగి 66.77లక్షల ఎకరాలకు చేరుకుంది. ఎన్నికల వాగ్దానాలలో భాగంగా అమలు చేసిన అయిదు వందల రూపాయల బోనస్ వల్ల కూడా దిగుబడిలో 153 లక్షల టన్నులతో రికార్డు నమోదైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఈసారి సన్న రకాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రచారానికి ఈసారి రైతుల నుంచి మంచి స్పందన లభించింది. దీంతో సన్నరకాల సాగు భారీ ఎత్తున పెరిగింది. 57 రకాల సన్నబియ్యం వంగడాలను సాగు చేశారు. రాష్ట్రంలో వరి దిగుబడి రికార్డు స్థాయిలో పెరగడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది పౌర సరఫరాల శాఖ రాష్ట్రవ్యాప్తంగా 7411 కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నది. ఇంత వరకు పౌర సరఫరాల శాఖ దాదాపు 10 లక్షల టన్నుల ధాన్యాన్ని లక్షా 41 వేల మంది రైతుల నుంచి కొనుగోలు చేసింది. కాళేశ్వరం వల్లే తెలంగాణలో వరి సాగు పెరిగిందని బిఆర్ఎస్ ప్రచారం అవాస్తవమని, కాళేశ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో పండిందని ఆయన అన్నారు. తెలంగాణ రైతులు దేశానికే గర్వకారణమని అభినందించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా తెలంగాణ రైతులను అభినందించారు.

**CMO**

---------------------------

**SUREKHA**

తెలంగాణలో దశాబ్ద కాలం పాటు జరిగిన దుష్పరిపాలనను అంతం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం. తన ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ప్రజా విజయోత్సవాలు జరుపుకుంటోందని మంత్రి కొండా సురేఖ చెప్పారు ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయోత్సవ సభను ఉద్దేశించి ప్రసంగించే హనుమకొండ వేదికను మంత్రి సీతక్కతో కలిసి ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సురేఖ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జరిగే ఈ ర్యాలీలో లక్ష మంది మహిళలు పాల్గొంటారని చెప్పారు ముఖ్యమంత్రి వరంగల్ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తున్నారని ఆమె తెలియచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి సీతక్క ప్రభుత్వం అభివృద్ధి కోసం చేపట్టే ప్రతి చర్యను బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఆరోపించారు.

**PTC/WGL**

-----------------------------

**Ambulance:**

అత్యవసర వైద్య సేవలు అందించే 108 అంబులెన్స్ సర్వీసును మరింతగా బలోపేతం చేస్తామని రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. అటవీ, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల్లో ఎప్పుడు ఎలాంటి ఎమర్జెన్సీ సమాచారం అందినా 108 సర్వీస్- తక్షణమే స్పందిస్తుందని మంత్రి చెప్పారు. 'మిషన్ ఆఫ్ సేవింగ్ లైవ్స్' పేరిట 108 అంబులెన్స్ వెంటనే ఘటన స్థలానికి చేరుకుని బాధితులకు ప్రథమ చికిత్స అందించి, దగ్గరలోని ఆసుపత్రులకు తరలిస్తుందని ఆయన వివరించారు. ఇదే కార్యక్రమం కింద ఒక నెట్వర్క్ ను

ఏర్పాటు చేసి మరింత త్వరగా చికిత్స అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఒక గుండెజబ్బు బాధితుణ్ణి 108 అంబులెన్స్ డ్రైవర్ వదిలేసి వెళ్లాడన్న ఆరోపణలపై దర్యాప్తు జరుగుతోందని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. భవిష్యత్తులో అలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని హామీలు ఇచ్చే వారిని నిరుద్యోగులు నమ్మరాదని మంత్రి హెచ్చరించారు. గత 11 నెలల్లో వైద్య ఆరోగ్య సర్వీసుల రిక్రూట్మెంట్ బోర్డు 7000 ఉద్యోగాలు భర్తీ చేసిందని, అదనంగా మరో ఐదు వేల ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని ఆయన చెప్పారు.

**PTC/SR**

-----------------------------------

**Kishan Reddy**

మూసీ ప్రాజెక్ట్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించుకోవాలని తెలంగాణ బిజెపి శాఖ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ఒక నివాసంలో రాత్రంతా బస చేసిన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బిజెపి పేదల పక్షం వహిస్తుందని, మూసి చుట్టుపక్కల ఉన్న వారి నివాసాలను పరిరక్షిస్తుందని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలోని పేదల ఇళ్ళను కూల్చివేయాలన్నా రాష్ట్ర ప్రభుత్వా నిర్ణయాన్ని ఆయన తప్పుబట్టారు. దీన్ని పేదలపై యుద్ధంగా ఆయన అభివర్ణించారు. ఎన్నాళ్ళ నుంచో ఈ ప్రాంతంలో ఉంటున్న వారి సంక్షేమం కంటే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని కిషన్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానికులతో

చర్చించి ఒక సమగ్రమైన మూసీ ప్రణాళికను రూపొందించాలని ఆయన సూచించారు.

**DESK**

---------------------------

**TPCC**

భవిష్యత్తు తరాల బాగు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నది పునరుద్ధీవన ప్రక్రియను చేపట్టినట్లు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఒక రాత్రంతా మూసి పరీవాహక ప్రాంతాల్లో గడిపిన బిజెపి నేతలు ఏమి నేర్చుకున్నారో తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంతమంది వ్యతిరేకించిన మూసి పునర్జీవన ప్రక్రియ ఆగబోదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి నిర్వాసితుడికి రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు కట్టిస్తుందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఎలాంటి అసంతృప్తి లేదని, అదంతా బిజెపి అసత్య ప్రచారమేనని వ్యాఖ్యానించారు.

**DESK**

---------------------------



**AMBULANCE**

Health Minister Damodar Rajanarsimha stated that the 108 ambulance services, which provide emergency care to patients, are being further strengthened. He mentioned that in case of any emergencies, whether in tribal, rural, urban, or

metropolitan areas, the 108 service responds immediately upon receiving information. As part of the "Mission of Saving Lives," the ambulance reaches the incident site promptly, provides first aid to the victims, and transports them to the nearest hospital. The minister also highlighted that a network is being established under the "Saving the Lives" initiative to ensure immediate treatment. He noted that an investigation is underway regarding an incident in Jayashankar Bhupalpally district, where a 108 ambulance driver abandoned a heart attack patient midway. He instructed officials to take measures to prevent such incidents from recurring in the future. Health Minister advised unemployed individuals not to fall prey to promises made by people claiming they can secure jobs in the health department. He stated that over 7,000 positions have been filled through the Medical and Health Services Recruitment Board in the past 11 months, and the process to fill nearly 5,000 additional positions is ongoing. 15

PTC-SR

**P A D D Y :**

In a remarkable achievement, fine variety paddy (sanna vadlu) cultivation in Telangana has gone up by 61 percent to four million acres this kharif season compared to 2.5 million acres during the same period last year. In a social media post, Chief Minister Revanth Reddy complimented farmers and said for the first time after the formation of Telangana, despite the Kaleshwaram Project not being in a position to store water, paddy was harvested at a record level. The reason for increase in the acreage (fine paddy) is attributed to the Rs 500 bonus per quintal for the fine variety paddy announced by his government in the state as part of its poll promise. The total paddy production stood at 15.3 million tons against 14.6 million tons last year while during the rainy season of this year, the total area under paddy cultivation is 66.77 lakh acres against 65.94 lakh acres in the same season previous year. The state government estimates that the civil supplies department will have to procure 8 million tons of the grains this season though 7,411 paddy procurement centres across the state. So far, the Civil Supplies Department has procured nearly one million tons of paddy from 1.41 lakh farmers in the state through purchase centres. 15

CMO

**H O U S E S :**

The Telangana government allotted 4696 indiramma houses to families displaced due to Mid Manair Reservoir in Rajanna Sirisilla district. Each Family will get 5 lakh rupees for construction of houses under the scheme. The government has also sanctioned 863 Indiramma houses for the land-displaced residents of the Kakatiya Mega Textile Park in Warangal. 05 T: 51 DESK

**INDIRA MAHILA SHAKTHI :**

The Telangana Panchayati Raj and Rural Development Department has granted administrative approval for the construction of Indira Mahila Shakthi Bhavans in 22 district head quarters across the state. A G.O. has been issued authorising the construction of these buildings to further empower women's Self Help Groups (SHG) through enhanced infrastructure and opportunities. The Indira Mahila shakthi bhavans will serve as hubs for training programmes, marketing SHG products, organising exhibitions and promoting livelihood and economic activities. Each building will be constructed at a cost of rupees five crore. Chief Minister Revanth Reddy will lay foundation stone to these buildings from Warangal on 19th of this month.

09 P N

**KISHAN REDDY:**

Telangana BJP President and Union Minister Kishan Reddy urged Chief Minister Revanth Reddy to re-think the government's approach towards Musi project. Addressing media after overnight stay at a residence in Musi area, Kishan Reddy said that BJP will stand by the poor and they guard their houses in Musi catchment areas. He strongly criticised that State Government's plans to demolish houses in the musi catchment areas and labelling it a war on the poor. He alleged that Congress government was prioritising real estate projects over the welfare of long standing residents. He suggested that State Government should engage with local communities to develop an inclusive plan for the Musi project. 09 T & U: 79

DESK

PN **H A R I S H R A O**

Former Minister and Siddipet MLA Harish Rao alleged that the State Government has failed miserably in addressing the issues of tenant farmers. In a post on 'X', he stated that the government has neglected tenant farmers, failing to provide the promised Rythu Bharosa (farmer support) and putting them in a situation where they cannot sell their cotton produce at the Minimum Support Price (MSP). He further mentioned that by not implementing schemes like Rythu Bandhu, Rythu Bima and loan waivers, the government has lost the faith of the farmers. He demanded the government to respond to the series of student deaths in Gurukuls (residential schools). 08

DESK

**SUREKHA :**

Minister Konda Surekha stated that the Congress government is celebrating "Praja Vijayotsavams" to mark a year in power, ending a decade of misrule. She, along with Minister Seethakka, inspected the venue in Hanamkonda today, where Chief Minister Revanth Reddy will address a victory rally on the 19th of this

month. Speaking on the occasion, Surekha announced that the rally, coinciding with Indira Gandhi's birth anniversary, will see the participation of one lakh women. She emphasized the Chief Minister's focus on the development of Warangal. Minister Seethakka accused the BRS of obstructing every developmental initiative undertaken by the government.

08 T:105 PTC-WRGL

**T P C C:**

PCC President Mahesh Kumar Goud stated that the government has taken the initiative for the rejuvenation of the Musi River for the benefit of future generations. Speaking to reporters in Hyderabad, he demanded that BJP leaders explain what they learned by spending a night in the Musi river bank areas. He made it clear that the rejuvenation of Musi will not stop despite any opposition and that the government will provide houses to every displaced person. He clarified that there is no public discontent with the Congress government, attributing any claims of dissatisfaction to BJP's negative propaganda. He emphasized that the people gave Congress the mandate for change and the party will deliver that change.

09 DESK

**EV POLICY :**

Transport Minister Ponnam Prabhakar announced that a new Electric Vehicle (EV) Policy will be implemented across the state starting tomorrow. He mentioned that this policy is being introduced through GO 41 and will remain in effect until 2026. The minister clarified that the policy was brought in to prevent pollution in Hyderabad, similar to Delhi. He stated that the policy provides a 100% tax exemption for two-wheelers, autos, transport vehicles, and buses. The registration fee for EVs will also be exempted. The minister highlighted that electric vehicles could save consumers approximately one lakh rupees annually. He suggested the public to focus on purchasing electric vehicles.

09 DESK

**HEAD LINES**

01. New Electric Vehicle Policy will be implemented across Telangana from tomorrow which provides a hundred percent tax exemption for two-wheelers, autos, transport vehicles, and buses.

02. Telangana Panchayati Raj and Rural Development Department has granted administrative approval for the construction of Indira Mahila Shakthi bhavans in 22 district Head Quarters.

03. Chief Minister Revanth Reddy said the reason for increase Paddy production in the State is attributed to the rupees 500 bonus per quintal for fine variety of paddy.

04. Union Minister Kishan Reddy urged Chief Minister Revanth Reddy to re-consider the Government approach towards Musi project.

**O R D E R**

EV POLICY → INDIRA MAHILA SHAKTHI → PADDY →

SUREKHA → TPCC → AMBULANCE →

/////BREAK/////

KISHAN REDDY → B A N D I → HARISH →

AIRPORT → HOUSES → SUSPENDED →

SSC → DELEGATION → AWARENESS →

AND OTHER ITEMS ( IF ANY) →